తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం 27 -04-2025


# ఎమ్మెల్యే వంశీకృష్ణను పరామర్శించిన మంత్రి సీతక్క

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ గుండె సంబంధిత అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్నారు. శనివారం మంత్రి సీతక్క వంశీకృష్ణ ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పూర్తిగా తగ్గేవరకు డాక్టర్ల సలహాలు, సూచనలు పాటించి విశ్రాంతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక సామరస్యత యాత్రను విజయవంతం చేయండి.

**అల్లాదుర్గం ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన అల్లాదుర్గం మీదిగా. వెళ్తున్న. సామాజిక సామరస్యత యాత్రను విజయవంతం చేయాలని రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ ప్రముక్ రామ్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా శనివారం అల్లాదుర్గంలోని మార్కండేయ ఆలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూజాతి ఐక్యతకు, కులాలకు రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ యాత్రకు పెద్ద ఎత్తున ప్రజలు హాజరై స్వాగతం పలికి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్యచరణ కమిటీ బాధ్యతలు కే బ్రహ్మం, బసన్న గారి బలరాం, కాల రాములు, పాండు హనుమ నాయక్, రమేష్, నర్సింలు, దుర్గయ్య, పాల్గొన్నారు





అన్నదాతల ఆశలకు కష్టాలు తోడయ్యాయి. యాసంగి ధాన్యం అమ్ముకోవడానికి రైతులు నానా తిప్పలు పడుతున్నారు. రవాణా, కాంటాల జాప్యంతో కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో భగ్గుమంటున్న ఎండల్లో సౌకర్యాలు లేక చెట్ల నీడలో ఉంటూ ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు.

# నత్తనడకన ధాన్యం కొను'ఘో'ల్లు

**(ప్రజాజ్యోతి) నెట్‌వర్క్)** అన్నదాతల ఆశలకు కష్టాలు తోడయ్యాయి. యాసంగి ధాన్యం అమ్ముకోవడానికి రైతులు నానా తిప్పలు పడుతున్నారు. రవాణా, కాంటాల జాప్యంతో కొనుగోలు కేంద్రాల వద్ద రోజుల తరబడి రైతులు పడిగాపులు కాస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో భగ్గుమంటున్న ఎండల్లో సౌకర్యాలు లేక చెట్ల నీడలో ఉంటూ ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. ఆవేదనకు గురైన రైతులు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా అధికార యంత్రాంగం మాత్రం నామామాత్రంగా స్పందిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలుపై 'ఆంధ్రజ్యోతి' బృందం క్షేత్రస్థాయిలో కేంద్రాలను విజిట్ చేసి రైతుల ఆవేదనను తెలుసుకుంది. యాసంగిలో రైతులు వరి సాగు వైపు మొగ్గు చూపారు. ఇంట్లో సిరులు కురిపిస్తుందని ఆశపడ్డ రైతులకు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాల వద్ద కుప్పలు పోసుకొని ఎదురుచూస్తున్నారు. కేంద్రాల వద్దకు లారీలు రాకపోవడం, రైస్‌మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీలు ఇవ్వకపోవడంతో ధాన్యాన్ని గోదాముల్లో నిల్వ చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా టెక్స్‌టైల్ వీవింగ్ పార్కులో నిర్మించిన షెడ్లను ఉపయోగించుకుంటున్నారు. అయినా జిల్లాలో కొనుగోళ్లలో వేగం మాత్రం పెరగడం లేదు. జిల్లాలో 246 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఐకేపీ ద్వారా 192 కేంద్రాలు, సింగిల్ విండోల ద్వారా 46 కేంద్రాలు, డీసీఎంఎస్ ఒకటి, మెప్మా 7 కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉండగా 244 కేంద్రాలు ప్రారంభించారు. ఇందులో 234 కేంద్రాల్లో మాత్రమే కొనుగోళ్ల

మిగతా 2లో

# మృత్యువు ఒడిలోకి.. మరో ముగ్గురు

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) రహదారులపై నిత్యం వేల సంఖ్యలో వాహన చోదకులు నిరంతరం ప్రయాణం సాగిస్తుంటారు. అప్రమత్తంగా కొందరు, అజాగ్రత్తగా మరి కొందరు వాహనాలను ఇష్టానుసారంగా నడుపుతూ ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. దీంతో ప్రమాదాలను అరికట్టేందుకు సంబంధిత రోడ్డు రవాణా శాఖ, మరియు పోలీస్ శాఖ పలు విధాలుగా హెచ్చరిక బోర్డులు, రహదారులపై రేడియం లైట్లు, రోడ్డు మధ్యలో హెచ్చరిక ప్లాస్టిక్ పోల్స్ నిర్మిస్తూ ప్రమాదాలు జరగకుండా ప్రయత్నాలు చేసిన ఏమాత్రం తగ్గడం లేదు. కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట్ సమీపంలో గత ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృత్యు ఒడిలోకి చేరుకున్న విషాద ఘటనను మరవకముందే మరో ముగ్గురు మృత్యువు ఒడిలోకి చేరుకున్నారు.

మిగతా 2లో





# పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బొంరాస్ పెట్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లీ. మెట్లకుంట ( బొమ్రాస్పేట్) సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పి ఎ సి ఎస్ చైర్మన్%ఢ% అధ్యక్షులు ఏం. జయకృష్ణ అధ్యక్షత వహించారు .వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు అని,నేరుగా కేంద్రాల ద్వారా విక్రయించి మంచి లాభాలను గడించాలని తెలిపారు.ఈ ఉపాధ్యక్షులు టి కృష్ణ, డైరెక్టర్ దోమ నర్సింలు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రాధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి, అదేవిధంగా బురహన్ పూర్ కాంగ్రెస్ నాయకులు జి .వెంకటయ్య గౌడ్, ఏం .బందెప్ప గౌడ్, డీ .సంగమేశ్వర్ గౌడ్ ,మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొనడం జరిగింది.

# భారత ప్రధాని నరేంద్ర మోడీ పై

**అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయాలనీ పోలీస్ లకు పిర్యాదు.**

**ధారూర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి ) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పూడూర్ మండలం మేడిపల్లి కాలన్ గ్రామానికి చెందిన పత్తి మల్లేశం తండ్రి లక్ష్మయ్య పై శనివారం నాడు ధారూర్ పోలీస్ స్టేషన్ లో భారతీయ జనతా పార్టీ ధారూర్ మండల అధ్యక్షులు రాజు నాయక్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులతో కలిసి పిర్యాదు చేశారు.భారత ప్రధాని నరేంద్ర మోడీ గారిపై సోషల్ మీడియాలో అవమానకరంగా పోస్టులు పెట్టారని అట్టి వ్యక్తి పై దేశద్రోహి కింద కేసు నమోదు చేయాలనీ పిర్యాదులో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కే,అంజయ్య,మాజీ సర్పంచ్ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, జానీ.వెంకట్, గోపాల్,శ్రీనివాస్ నాయక్,రాములు నాయక్, శివరాం నాయక్,జగదీష్, రామకృష్ణ, దుబ్బ మల్లేష్, అనంతయ్య, తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి తో పొరపాట్ల సవరణకు అవకాశం

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ :**




**కొడంగల్ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆధారంతో కూడిన ఎలాంటి ధ్రువ పత్రం రైతులకు కలిగి ఉన్న అది ఒక ఆయుధం లాంటిదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం కోడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ లోని పిఎసిఎస్ భవన సముదాయ ఆవరణలో జరిగిన భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు చేపట్టిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావు లేకుండా జవాబుదారితనాన్ని పెంచేందుకు భూ భారతి నూతన చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. భూ భారతితో పొరపాట్ల సవరణకు అవకాశం కల్పించిందని, కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, ఆర్ ఓ ఆర్ మార్పులు చేర్పులు, సాదా బైనామా వంటి సేవలు సులభతరం అవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు సరళంగా ఉండే విధంగా గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి రూపొందించారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయ చుట్టూ తిరగకుండా గ్రామాల్లోకి ప్రజలు దగ్గరకు అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. సాదా బైనామాల పరిష్కారం వేగవంతం అవడంతో పాటు, వారసత్వ మ్యూటేషన్, హక్కుల సంక్రమణను గడువులో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరం ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి వచ్చేదని అన్నారు. భూభారతి ద్వారా భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉందని అన్నారు. తహసీల్దార్ స్థాయిలో దరఖాస్తు చేసుకుంటే న్యాయం జరగలేదని భావిస్తే ఆర్డీవోకు, అక్కడ కూడా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడినదని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. భూభారతి ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు జిల్లా స్థాయిలోనే సత్వరం పరిష్కారం అవుతాయని అన్నారు. జిల్లాలో 10 నెలల క్రితం 15వేల భూ సమస్యల దరఖాస్తులు ఉండే వని, ప్రస్తుతం 5 వేల దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని 3 మాసాల్లో రెవెన్యూ యంత్రాంగం ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేస్తున్నామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ అధికారులను నియమించనున్నట్లు, ప్రజల సహకారంతో భూ సమస్యల పరిష్కారానికి నిబద్ధతో పని చేస్తామని కలెక్టర్ వెల్లడించారు అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న జూనియర్ కళాశాల పనులు గ్రంథాలయం (మన లైబ్రరీ) లో ఏర్పాటు చేస్తున్న వివిధ సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేసి పరిశీలించారు.

# పర్యాటకులపై పాక్ ప్రేరేపిత తీవ్రవాదుల దాడి పిరికిపంద చర్య

**-పహల్గాం దాడిని తీవ్రంగా ఖండించిన మైనార్టీమోర్చా అధ్యక్షుడు ఎం.డి ఖలీల్**



**అందోల్ (ప్రజాజ్యోతి)::** పహల్గాంలో పర్యాటకులపై పాక్ ప్రేరేపిత తీవ్రవాదుల దాడి ఓ పిరికిపందచర్యగా అభివర్ణిఅంచారు. ఈ తీవ్రవాద దాడిని అందోల్ బిజెపి పార్టీ మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఖలీల్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం జోగిపేట చౌరస్తాలో నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ పహల్గాంలో పాకిస్తాన్ ప్రేరేపిత తీవ్రవాద ముష్కరులు భారతీయులపై జరిపిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమాయకులైన పర్యాటకులపై దాడి చేయడం పిరికిపందచర్యగా పేర్కొన్నారు. దాడిలో అసువులు బాసిన అమరుల కుటుంబాలకు అశ్రునివాలు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడికి కారకులైన తీవ్రవాదులను ఏరి పారేయాలని వారి మూలాలు ఎక్కడున్నా నామరూపాలు లేకుండా చేయాలని ఆదిశగా భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకునే ఏ నిర్ణయానికైనా మైనార్టీలందరూ కట్టుబడి ఉంటామని ఆయన అన్నారు. అమాయకులైన పర్యాటకులపై దాడికి పాల్పడిన తీవ్రవాదుల చర్యను పిరికిపంద చర్యగా వర్ణించారు. దేశ సైనికులను ఎదుర్కొనే దమ్ము లేక అమాయకులైన యాత్రికులను చంపడం చాలా బాధాకరం అన్నారు. ఒకవేళ పాకిస్తాన్ ఇండియా మధ్య యుద్ధం జరుగితే దేశం తరపున బాధ్యతగా యుద్ధం చేయడానికి మైనార్టీలం అంతా సిద్ధంగా ఉంటామని అన్నారు. ఇలాంటి విపత్కర ప రి స్థి తు ల లో భారతీయులమంతా ఒక్కటిగా ఉండాలని, భారతీయులం అందరం బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎన్ని కులాలు ఉన్నా ఎన్ని మతాలు ఉన్నా మనమందరం భారతీయులం. దేశానికి నష్టం చేసే పని ఎవరు చేసినా సహించేది లేదని, దేశం పట్ల భారతీయత పట్ల ప్రతి పౌరుడు గౌరవాన్ని కలిగి ఉండాలన్నారు. భారతదేశంలో ఉంటూ పాకిస్తాన్ కు సపోర్ట్ చేసే వారు ఎవరైనా, ఎంతటి వారైనా భారత ప్రభుత్వం వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# బిఆర్ఎస్ సభను విజయవంతం చేయాలి

**ఉద్యమ నాయకులు ఆంజనేయులు**

**కొల్చారం (ప్రజాజ్యోతి ):** ఎల్కతుర్తి లో ఆదివారం జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలని బిఆర్ఎస్ ఉద్యమ నాయకులు, ఆత్మ కమిటీ మాజీ డెరెక్టర్ దొడ్ల ఆంజనేయులు కోరారు. శనివారం నాడు అయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీల అమలులో పూర్తిగా విఫలమయ్యిందని ఆరోపించారు, కల్యాణ లక్ష్మి తులం బంగారం, మహిళలకు 2500, రైతు రుణమాఫీ, రైతు బందు పథకాలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తారని దిమా వ్యక్తం చేశారు. ఎల్కతుర్తి లో జరిగే రథతోత్సవ సభకు బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కాపూర్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మల్లయ్య, టేక్మాల్ మల్లప్ప, టేక్మాల్ సిద్దప్ప,మల్లప్ప జగన్నాధం, మధు తదితరులు పాల్గొన్నారు.



# నత్తనడకన ధాన్యం కొనుగోళ్లు..

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నాయి. జిల్లాలో 1.78 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా 3.67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనాలు వేశారు. ఇందులో 2.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డురకం, 8 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సన్న రకం వస్తుందని అంచనాలు వేశారు. ఇందులో పౌర సరఫరాల శాఖ 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని అంచనా వేసింది. ఏప్రిల్ మాసంలో 75 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాల్సి ఉండగా 31 వేల 454 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. ఐకేపీ ద్వారా 25,230 మెట్రిక్ టన్నులు, సింగిల్‌విండోల ద్వారా 5,372మెట్రిక్ టన్నులు, డీసీఎంఎస్ ద్వారా 312 మెట్రిక్ టన్నులు, మెప్మా ద్వారా 539 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 23,344 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కేంద్రాల నుంచి తరలించారు. 4,282 మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన 31,454 మెట్రిక్ టన్నుల ధాన్యంలో 212 మంది రైతులకు సంబంధించి 1,165 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మాత్రమే ఆన్‌లైన్ చేశారు. ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో 40 మెట్రిక్ టన్నుల ధాన్యం డబ్బులు రూ.9 లక్షల వరకు మాత్రమే జమ చేశారు. నత్తనడకన సాగుతున్న కొనుగోళ్లకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

### రోడ్డెక్కుతున్న రైతులు...

కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం, ధాన్యం రవాణాకు లారీలు రాకపోవడం, కాంటా పెట్టకపోవడం వంటి సమస్యలతో సతమతమవుతున్న రైతులు ప్రతి రోజు ఏదో ఒక కేంద్రం వద్ద ఆందోళనలు చేస్తున్నారు. వీర్నపల్లి మండల రైతులు జిల్లా కలెక్టరేట్‌కు తరలివచ్చి ధర్నా, రాస్తారోకోలు నిర్వహించారు. కోనరావుపేట మండలం అజ్మీరా తండా మహిళా రైతులు రోడ్డెక్కి నిరసన తెలిపారు. గంభీరావుపేట, చందుర్తి, ఇల్లంతకుంట ముస్తాబాద్, తంగళ్లపల్లి మండలాల్లో రైతులు ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు. మరోవైపు వడగళ్లకు వరిపంటతో పాటు నష్టం వాటిల్లుతుందనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. కొందరు రైతులు ?ధాన్యాన్ని దళారులకు నష్టానికి విక్రయించుకుంటున్నారు. తేమ ఉన్న ధాన్యం క్వింటాలుకు రూ.1850, తేమ లేని ధాన్యం రూ.2050 నుంచి రూ.2100 వరకు అమ్ముకుంటున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 26 :** మండల పరిధిలోని వెల్మ కన్నె గ్రామానికి చెందిన చాకలి సందీప్ మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 54000 శనివారం బి ఆర్ ఎస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్త  అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో రజక అశోక్ సోషల్ మీడియా కన్వీనర్ రవి సాగర్ సురేష్ సాయిలు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## టీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరండి

**షాద్ నగర్ :** నేను సైతం నేను సైతం కేసీఆర్ గులాబీ సైన్యంలో సైనికుడిగా ఒక్కొక్క  అడుగులో అడుగులు వేస్తూ కేసీఆర్ పిలుపును అందుకొని తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యం తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎన్నో పోరాటాలు, ఎన్నో ధర్నాలు, రాస్తారోకోలు, బంద్ లు బహిరంగ సభలు, సదస్సులు నిర్వహిస్తూ అంచలంచెలుగా టిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సాధన దిశగా ప్రయాణించి కెసిఆర్ చచ్చుడు తెలంగాణ ఓచుడో అనే నినాదంతోటి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని  సాధించుకున్నాం, కేసీఆర్ నాయకత్వంలో ఈ తెలంగాణరాష్ట్రంలో ప్రజలకు ధైర్యాన్ని నింపి వారి కష్టాలను వారి కన్నీళ్లను తుడిచిన మహా నాయకుడు కేసీఆర్ గారు, దేశంలో ఎక్కడ లేని విధంగా కరువుతో తాండవిస్తున్న తెలంగాణ రాష్ట్రాన్ని రైతులకు నీళ్లు లేక వ్యవసాయం ఎండిపోయి ఏడు గంటలు కరెంటు రాక రాత్రుల్లో బోర్ల బావుల దగ్గర పండుకొని పాముకాట్లకు చనిపోయిన ఎందరో రైతులకు వారి ఆత్మఘోష విన్న కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం వచ్చిన వెంబడే రైతులకు 24 గంటల ఉచిత కరెంటును కృష్ణా గోదావరిలా నీళ్లను సముద్రపు పాలు కానీయకుండా కాళేశ్వరం తో పాలమూరు ఎత్తిపోతల పథకాలతో లక్షలాది ఎకరాల బీడు భూములను వ్యవసాయ భూములుగా మార్చిన కేసీఆర్ గారి పాలన త్రాగడానికి గుక్కెడు నీళ్లు లేక ఐదు ఆరు కిలోమీటర్లకు దూరంలో బావుల నుండి బిందె మీద బిందె నీళ్లను ఎత్తుకొని తీసుకువచ్చే గిరిజన లంబాడి మహిళల గోసాలను చూసిన కేసీఆర్ గారు మిషన్ భగీరథ పేరు మీద వారి ఇంటి ఆకిట్లోకి నల్లాలను తీసుకువచ్చిన మహా నాయకుడు కేసీఆర్ వ్యవసాయానికి గిట్టుబాటు ధర లేక వ్యవసాయం చేసుకోవడానికి రైతుల బ్యాంకులు అప్పులు ఇవ్వక సావుకారుల దగ్గర పది రూపాయల మిత్తితో అప్పు తీసుకుని రైతు అప్పు తీర్చలేక గోసపడుతుంటే వారి కోసం అర్థం చేసుకున్నా రైతు బాంధవుడు కేసీఆర్ గారు ఎకరానికి పదివేల రూపాయలతో ప్రతి సంవత్సరము రైతు బంధువులు ఇచ్చి వారికి ఆత్మబంధువు  అయినాడు. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్రా పెత్తనం తెలంగాణ ప్రజల పైన పడి వారిని దోచుకు తింటే నీళు నిధులు నియామకాలు లేక పోరాటం చేస్తున్న తెలంగాణ ప్రజల లంబాడీలు మా తండాలో మా రాజ్యం కావాలి మేమెంత మంది ఓ మాకంత వాట కావాలి మా గ్రామపంచాయతీలను గ్రామాల నుండి వేరు చేయాలని చెప్పి పోరాటం చేస్తే మా తండాలో మా రాజ్యం గిరిజన తండాలను గ్రామపంచాయతీలు గుర్తించిన మహా నాయకుడు కేసీఆర్ గారు అమ్మాయి పుడితే కట్నం ఇవ్వాల్సి ఉంటుంది అందుకోసమే అమ్మాయి పుడితే చంపేయాలని అమ్మేయాలను అనే స్థాయి లంబాడీలకు భరోసనిస్తూ అమ్మాయిలను చంపకూడదు నేను ఉన్నాను ఒక మేనమామగా వారి పెళ్లికి నేను పెళ్లిళ్లు చేస్తాను అని భరోసా కల్పిస్తూ కళ్యాణ లక్ష్మితో ముందుకు వచ్చి వేలాదిమంది గిరిజన అమ్మాయిలను పెళ్లి చేసిన ఒక మేనమామగా కేసీఆర్ కురుస్తున్నారు.

## ఉగ్రవాద టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలి

### -సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్

**అందోల్, (ప్రజాజ్యోతి):** జమ్మూ కాశ్మీర్ పహెల్గంలో ఉగ్రవాదులు దౌర్జన్యంగా కాల్పులు జరిపి, పర్యాటకులను పొట్టన పెట్టుకున్నారని ఆ ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని సిఐటియు ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి విద్యాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా జోగిపేటలో సిఐటియు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే కాశ్మీర్ లో భయం సృష్టించి ప్రజల పర్యాటకుల మనోభావాలు దెబ్బతీశారని, తక్షణమే ఉగ్రవాదులను అంతమొందించాలని కాశ్మీర్ ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలని, భద్రత బలగాల పర్యవేక్షణ పెంచి దేశంలో ప్రజాస్వామ్యం కాపాడాలని, విభిన్న



జాతులు విభిన్న మతాలు విభిన్న కులాలు ఉండే భారత దేశంలో ఉగ్రవాదులు చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఉగ్రవాదుల దాడిని సిఐటియు తీవ్రంగా ఖండిస్తున్నదని, భారతదేశంలో ఉగ్రవాదానికి చోటు లేకుండా కఠినమైన నిబంధన అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు శివకుమార్, మల్లేశం, హరి, పెంటయ్య, శ్రావణ్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మృత్యువు ఒడిలోకి.. మరో ముగ్గురు





(మొదటి పేజీ తరువాయి)

ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు.ఈ ఘటన శనివారం జల హనుమాన్ వద్ద  చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి  కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన గోపి తన భార్య పిల్లలతో నర్సాపూర్ వెళ్తుండగా, నర్సాపూర్ నుండి మెదక్ వైపు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనం రెండు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో  ఒక వాహనంపై ఉన్న గోపి, తన వదిన కూతురి పైనుండి లారి దూసుకెల్లగా తన కుమారుడు లోకేష్కికి తలకు రోడ్డు బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వాహనంపై ఉన్న ఇద్దరికీ గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కల్హేర్. ఖానాపూర్‌ట కేడు లో కుస్తీ పోటీలు. నగదు బహుమతి అందచేత..



**కల్హే ర్. 26. ఏప్రిల్‌ట ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలో ని మండల కేంద్రమైన కల్హేర్ లోని ఖానాపూర్ (కె) గ్రామంలో అమ్మ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా కుస్తీ పోటీలు ఘనంగా నిర్వహించారు. కుస్తీ పోటీలకు .కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి మల్ల యోధులు తరలివచ్చి పోటీల్లో పాల్గొన్నారు. కుస్తీ పోటీలో గెలుపొందిన మల్ల యోధులకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు. సీనియర్ నాయకుడు బాల్ రెడ్డి. చేత నగదు బహుమతి అందించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి మోహన్, మాణిక్ ప్రభు,. సహకార సంఘం సభ్యులు ఆధ్వర్యంలో అమ్మ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటన కానీ జరగ కుండా అందరికీ అమ్మ దేవానులు ఉండగలవని గ్రామ సీనియర్ నాయకుడు బాల్ రెడ్డి అమ్మ దీవెనలు ఇవ్వాలని కోరుకున్నారు .

## సార్వత్రిక సమ్మెను. జయప్రదం చేయాలి:. సి.ఐ.టి యు. కార్యదర్శి రమేశ్..



**కల్హే ర్. 26. ఏప్రిల్‌ట ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నియోజకవర్గం మే 20న జరిగే దేశవ్యాప్త సర్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ, నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ అన్నారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కరపత్రాలు విడుదల చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు ట 4 ఉలేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని మండి పడ్డారు. దేశవ్యాప్త సమ్మెకు కార్మికులు అధిక సంఖ్యలో. అభిమా నులు కార్యకర్తలు. దేశ సమస్త కార్మిక పోరాటాన్ని అంగన్వాడ్కాలను చూస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం కనువిప్పించడానికి అందరు కలిసి రావాలని సమ్మెను జయప్రదం చేయాలని పిలిపించారు.

## వరంగల్ సభను విజయవంతం చేద్దాం

**నందిగామ, ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి):** వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని నందిగామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకత వరంగల్ వేదికగా ఎండగట్టాలని సూచించారు. 27న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని షాద్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా గులాబీ జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులను కోరారు.

# అమరుల స్ఫూర్తితో మే డే ను ఘనంగా నిర్వహిద్దాం



- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి
- కార్మిక హక్కుల కోసం అందరూ ఐకమత్యంతో పోరాడాలి
- ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ
- చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో మే డే కు సంబంధించిన గోడ పత్రిక విడుదల

**చేవెళ్ల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** అమరుల స్ఫూర్తితో అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం మే డే ను ఘనంగా నిర్వహిద్దాం అని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి అన్నారు.చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ అధ్యక్షతన 139వ మే డేకు సంబంధించిన గోడ పత్రిక విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి హాజరై కార్మికులతో కలిసి మేడే గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 8 గంటల పని దినం కోసం పోరాటం చేసి సాధించుకున్న రోజునే అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా మేడేగా జరుపుకుంటామని అమరుల స్ఫూర్తితో ఏర్పడిన అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని కార్మికులందరూ కలిసి వాడవాడల పారిశ్రామిక ప్రాంతాలలో లేబర్ అడ్డాల దగ్గర ఘనంగా కార్మికుల పండగ జరుపుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటల పని దినాలు కొన్ని రాష్ట్రాలలో అమలు జరుగుతుందని పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తుందని పెట్టుబడి వర్గానికి బడా పారిశ్రామిక వేత్తలకు కొమ్ముకాస్తూ సాధించుకున్న 44 రకాల చట్టాలను నాలుగు కోడలుగా చేసి కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కార్మికులు అందరూ కలిసికట్టుగా ఉండి హక్కుల సాధనకై పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల, బిటిసి జిల్లా కార్యవర్గ సభ్యులు జె శ్రీనివాస్, రామచందర్ కార్మికులు పాల్గొన్నారు.

# జిన్నారం ఘటనపై డీజీపీని కలిసిన ఎంపీ రఘునందన్ రావు



**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(ఏప్రిల్26) :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని శివాలయం ధ్వంసంపై పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని హిందువులపై అన్యాయంగా కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నారు" అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు డీజీపీ కార్యాలయం వద్ద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం మధ్యాహ్నం జరిగిన సంఘటనపై రాత్రి వరకూ స్పందించని పోలీసుల తీరును ఎంపీ డీజీపీకి వివరించారు. రఘునందన్ రావు డీజీపీతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, "మధ్యాహ్నం దుర్ఘటన జరిగినా సాయంత్రం వరకు పోలీసులు స్పందించలేదు. కానీ, హిందూ కార్యకర్తలపై మాత్రం నాలుగు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, ఇతరుల పేరిట మరికొన్ని కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు" అని విమర్శించారు. ఇప్పటివరకు 19 మందిని అరెస్టు చేసి జైలుకు పంపించి, ఇంకా అరెస్టులు కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిన్నారం మదర్సాలో ఉండే చిన్నారులపై కూడా రఘునందన్ ఆరోపణలు చేశారు. "మదర్సా పిల్లలను కూడా హిందువులే పోలీసులకు అప్పగించారు. 12 ఏళ్ల లోపు ఉన్న పిల్లలకు హిందూ సమాజంపై ద్వేషం ఎందుకు? మదర్సాలో ఉన్న పిల్లలు భారతదేశానికి చెందినవాళ్లేనా?" అంటూ ప్రశ్నించారు. "జిన్నారం మదర్సాలో పిల్లలు శివుని విగ్రహం ధ్వంసం తర్వాత లోపలికి వెళ్లిన వీడియోలు ఎందుకు బయటకు రావడం లేదు?" అని డీజీపీని ప్రశ్నించారు

**మదర్సాలంపై అనుమానాలు**

"జిన్నారం రామాలయ స్థలంలో మదర్సా ఎలా వచ్చింది?" అని కలెక్టర్‌ను ప్రశ్నించిన ఎంపీ, మదర్సాలో ఉన్న వారెవరన్నది అధికారులే స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే శివనగర్, సదాశివపేట ప్రాంతాల్లో మదర్సాల్లో ఉండే వారెవరన్న విషయాన్ని ప్రభుత్వం విచారించాలని అన్నారు. పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన ఎంపీ రఘునందన్ సంఘటన చోటుచేసుకున్న తర్వాత సీసీ కెమెరాలు ఉన్నా, కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉన్నా ఎందుకు వెంటనే చర్యలు తీసుకోలేదు? పోలీసులు గుమిగూడిన వారందరిని రిమాండ్ చేస్తున్నారు. ముత్యాలమ్మ దేవాలయం ఘటన అనంతరం ఇంటెలిజెన్స్ విఫలమైందని స్పష్టమవుతోంది" అన్నారు. రాష్ట్రంలోని ప్రతి మదర్సాలో ఉన్న పిల్లల వివరాలను తెలియజేయాలని డిమాండ్ చేసిన రఘునందన్, "ఏ రాష్ట్రానికి, ఏ దేశానికి చెందినవాళ్లు ఉన్నారు అనేది డీజీపీ స్వయంగా పరిశీలించాలి. సమగ్ర నివేదిక ఇవ్వాలి" అని కోరారు.

## సివిల్స్ విజేతలకు ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ సత్కారం



**హైదరాబాద్:** ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్, యూపిఎస్ సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష 2024లో తన విద్యార్థుల అద్భుత విజయాలను జరుపుకునే గ్రాండ్ సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. అత్యున్నత సేవలైన ఐఏఎస్ మరియు ఐపిఎస్ లలో విజయవంతంగా ప్రవేశించిన విద్యార్థుల అద్భుత విజయాన్ని ప్రతిబింబిస్తూ, ఈ కార్యక్రమం అశోక్ నగర్ లోని ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ లో జరిగింది. ఇది నాలుగు దశాబ్దాల సంస్థ యొక్క విజయ పరంపరను కొనసాగించింది. రావుల జయసింహా రెడ్డి ఆల్ ఇండియా ర్యాంక్ 46వ ర్యాంక్ సాధించగా, సాయి చైతన్య జాధవ్ 68వ ర్యాంక్ మరియు చక్క స్నేహిత 94వ ర్యాంక్ మొత్తం 27 పైగా ర్యాంకులతో, 2024 ఫలితాలలో ఆర్సీ రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ మొట్టమొదటి స్థానంలో నిలిచింది. ఈ విజయాల ప్రాముఖ్యతను గుర్తిస్తూ, ఆర్సీ రెడ్డి %ఖూూ% స్టడీ సర్కిల్ స్థాపకుడు మరియు చైర్మన్ ఆర్సీ రెడ్డి మాట్లాడుతూ "మా విద్యార్థులు మరియు వారి విజయాలకు నేను చాలా గర్విస్తున్నాను. గ్రామీణ మరియు దిగువ మధ్యతరగతి నేపథ్యాల నుండి ఉన్న మా ఆశావాదుల విజయాలు, వారి శిక్షణలో పెట్టిన అంకిత మరియు కష్టానికి ఒంటరిగా ఒక శ్రద్ధను చాటుతున్నాయి. వారు తమ కలలను సాధించడానికి అవసరమైన ఉపకరణాలు మరియు మార్గనిర్దేశాన్ని అందించడానికి మేము ప్రయత్నిస్తున్నాం అన్నారు.



## కష్టమర్లకు నాణ్యమైన సామాగ్రిని అందిస్తేనే గుర్తింపు

**మొయినాబాద్: ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** భవన,ఇతర నిర్మాణాలకు సంబందించి నాణ్యమైన నాణ్యమైన సామాగ్రిని అందించినప్పుడే మార్కెటికింగ్ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందని తెలంగాణ రాష్ట్రంలోని ఏసీసీ, అల్ట్రాటెక్, ప్రియా, ఇతర సిమెంట్ డిస్ట్రిబ్యూటర్లు ఎండీ తస్వర్ అలీ, ఎండీ రియాజ్ అలీ, కంపనీ ప్రతినిధి మధుకర్ బాబులు పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని చిలుకూరు వార్డు పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామానికి చెందిన కుమ్మరి రవి నూతనంగా న్యూ సిమెంట్, స్టీల్ తదితర భవన సామాగ్రి దుకాణాన్ని ఏర్పాటు చేయగా వారు శుక్రవారం సాయంత్రం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నగర శివారు రోజు రోజుకు వేగంగా అభివృద్ధి చెందుతుందని అందుకు తగ్గట్టు నిర్మాణాలు కూడా జరుగుతున్నాయని వారికి నాణ్యమైన సామాగ్రిని అందిస్తే వ్యాపారం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందుతుందని చెప్పారు. మనకు కూడా మంచి పేరు వస్తుందని అన్నారు. కష్టమర్లను అన్ని దేవుళ్లుగా చూసుకున్నప్పుడే మన వ్యాపారం సక్రమంగా నడుస్తదని కూడా చెప్పారు. ప్రతి ఒక్కరూ వ్యాపారం వైపు దృష్టిసారించి ఆర్థికంగా బలోపేతం కావాలని వారు తెలిపారు. భవన నిర్మాణంలో వాడే సిమెంట్ను నాణ్యతతో కూడిన సరుకును అందించడం తమ లక్ష్యమని.. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని సూచిం చారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నామని ప్రజలు, కష్టమర్ల ఆశీర్వాదంతోనే సాధ్యమవుతోందని చెప్పారు. అందరూ ఆర్థికంగా ఎదిగి భవిష్యత్తు తరలకు మంచి మార్గనిర్దేశకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకుడు కుమ్మరి రవి కుమార్, నాయకులు కం జర్ల ప్రకాష్, ఆంద్ర్యూ, రవియాదవ్. గున్నాల గోపాల్ రెడ్డి, మల్లేష్ యాదవ్, మహేందర్ యాదవ్, అశోక్ యాదవ్, షాబాద్ శ్యాంరావు, బాబు రావు, హిమాయత్ నగర్, చిలుకూరు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీఆర్ఎస్ జెండా(బీఆర్ఎస్) రజతోత్సవ పండుగకు కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వం లో ఉవ్వెత్తున తరలి వెళదాం అని బిఆర్ ఏస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు. తెలంగాణ జాతి పిత కేసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది షహభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసిఆర్ నాయకత్వానికి మద్దతుగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో తరలి రండి%ౌ%తెలంగాణ రాష్ట్ర ప్రజల వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ "రజతోత్సవ సభ " కు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ల లోని అన్ని కాలనీలు బస్తీల నుంచి బస్సులు కార్లలో వేలాదిగా తరలిరావాలని బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు.

## చెరువులను శిఖం కబ్జాల నుంచి కాపాడి ఆయకట్టును పెంచుకుందాం: శాసన సభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి



**కల్హే ర్. 26. ఏప్రిల్. టప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని చాలా. ప్రాంతాలలో శిఖం కబ్జాలకు గురి అవుతుందని. మరియు పాత ఇండ్ల అవశేషాలను చెరువులు వేయడం వలన పూడికలు. అనవసరమైన గుంతలను తవ్వి పాడు చేయడం జరుగుతుంద ని. ఇలాంటి చర్యలతో పాల్పడుతున్న వారి నుంచి చెరువులను కాపాడి, ఆయకట్టును పెంచుకుందామని నారాయణఖేడ్. శాసన సభ్యులు సంజీవరెడ్డి సిర్గాపూర్. నిజాంపేట్ నారాయణఖేడ్. కల్హే ర్. కంగిటి. శంకరంపేట్ మన ఊరు చెందిన ప్రజా ప్రతినిధులకు ప్రజలకు పిలుపునిచ్చారు. చెరువుల పరిసరాల్లో శిఖం భూమిని దున్ని, ఆక్రమించడంతో చెరువు సామర్థ్యం తగ్గి చెరువులు పూడుకు పోతున్నాయన్నారు. దాంతో చివరి ఆయకట్టు వరకు నీరందడం లేదన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడొద్దని సూచించారు. నల్లవాగు పంట కాలువలో కరెంటు మోటార్లతో పంటలకు పంపింగ్ చేయవద్దని తెలపడం జరిగింది కావున ప్రజలు తమ తమ గ్రామాలలో ఉన్న చెరువుల శిఖాలను అన్యక్రాంతం కాకుండా నిర్మూలించే బాధ్యతగా తీసుకొని వాటి యొక్క అన్యక్రాంతాన్ని నిర్మించడానికి కృషి చేయాలని జరుగుతున్న ఏమైనా సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో గాని మండల తాసిల్దార్ గారికి విజ్ఞప్తి చేయాలని వాటిపై దర్యాప్తు నిర్వహించి వెనువెంటనే చర్యలు తీసుకొని చెరువుల శిఖము మరియు ఆయకట్టు పరిమాణం పెంచడానికి కృషి చేసిన వాళ్లమవుతామని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు .



## అమీన్ పూర్ మండలంలోని ప్రభుత్వ భూమిని కాపాడాలి

**... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , ఏప్రిల్ 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** అమీన్పూర్ మండలంలోని ఉన్న ప్రభుత్వ భూములను కాపాడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరూ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అమీన్పూర్ మండలం పరిధిలోని 993 సర్వే నెంబర్ ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించిన భూములలో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ భూములలో, కేవలం ప్రభుత్వ అవసరాలకు నిమిత్తం మాత్రమే వాడుకుంటారని, అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని ఆదేశించారు. గుర్తించిన ప్రభుత్వ భూముల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూముల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఆమె వెంట స్థానిక ఆర్డిఓ రవీందర్ రెడ్డి, తాహసిల్దార్ వెంకటస్వామి, మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.






## పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషం

**- చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**

**- ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ చేవెళ్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ**

**చేవెళ్ల ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి):** జమ్మూ కశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అమానుషమని చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పహల్గంలో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కృష్ణ గౌడ్, జనరల్ సెక్రెటరీ మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీని చేపట్టారు. న్యాయవాదులు చేపట్టిన నిరసన ర్యాలీకి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమాయక ప్రజలపై ఉగ్రవాదుల దాడి అమానుషమన్నారు. ఉగ్రవాదులు అమాయకులైన పర్యాటకులను హతమార్చడం ఉగ్రవాదుల పిరికిపందల చర్య అని మండిపడ్డారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఉగ్ర దాడిలో మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ర్యాలీలో వందేమాతరం భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తూ పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ ఉగ్రవాదం నశించాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మధుసూదన్ రెడ్డి, పాండు రంగారెడ్డి, బాలస్వామి, మల్లేష్, సురేష్, యాదిరెడ్డి, బి రామకృష్ణ, మహేందర్ గౌడ్, టి మహేష్, రవీందర్, ప్రవీణ్ రెడ్డి, డి శ్రీను, గోపాల్, ప్రభాకర్, ప్రశాంత్, ప్రవీణ, పూజ సిహెచ్ రవీందర్, సురేందర్, మల్లేష్ యాదవ్, రాజశేఖర్ పాల్గొన్నారు.





## అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయ టో ర్ణమెంటుకుగురుకుల విద్యార్థులు. బిప్రిన్సి పాల్ .డాక్టర్ బి.మాధవి.

మునిపల్లి ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి): ఖుబుదే రాలోని సాంఘీక సంక్షేమరెసిడెన్సీ మహిళా డిగ్రీ కళాశాల లో చదువుతున్న బిబిఏ చదువుతున్న మొదటి సంవత్సరములో చదువుతున్న ,రెబెకా జనరల్ గ్రూపు,రెండవ సంవత్సరం చదువుతున్న రాధిక సి ఏ గ్రూపు,మూడవ సంవత్సరం చదువుతున్న మీనాక్షి,ఈ నెల 24వ, తేదీన హైదరాబాధ్ లోని నిజాం కళాశాల వేదికగా నిర్వహించిన ఉస్మానియా విశ్వ విద్యాలయ అంతర్ కళా శాల క్రీడా పోటీలలో ఎంపికైనట్లు ప్రిన్సీ పాల్ డాక్టర్ బి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు. మే 4వ,తేది నుండి 8వ,తేది వరకు ,నెల్లూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీ వేదికగా జరుగ బోయే అఖిల భారత విశ్వ విద్యాలయ అంతర్ రాష్ట్ర టోర్నమెంట్ 2024-2025కు సాఫ్ట్ బాల్ విభాగ ములో ఎంపికైనట్లు తెలిపారు.కళాశాల ఫిజి కల్ డైరెక్టర్ డాక్టర్ జి.రమాదేవిని ,విద్యార్థులకు కళా %శ్రీ%శాల బృందం తరపున అభినందిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## చెత్తపై చిత్త శుద్ధి ఏది?



మునిపల్లి ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పరిపాలనను ప్రవేశపెట్టింది. గ్రామాల్లో బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రభుత్వము అధికారంలో ఉన్నప్పుడు నిర్మించి న దంపుయార్డులు నిర్మించింది. అప్పట్లో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి,సర్పంచ్, వార్డు సభ్యులు చెత్త సే కరణపైన ప్రత్యేక దృష్టి కేంద్రీ కరించేది.పంచాయతీ ఎన్నికలు సమయానికి ప్రభుత్వము జరపక పోవటంతో నేడు గ్రామాల్లో ప్రభువులు లేని పల్లేల పరిపాలనగా వ్యవస్థ కొనసాగుతుంది.గతంలో పదవుల్లో కొనసాగిన సర్పంచులు, వార్డు మెంబర్ లు మాజీలు కావటంతో గ్రామాల అభివృద్ధిపైన దృష్టి సారించ లేకపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో పరిశుభ్రతను పాటించటములో ప్రత్యేక అధికారులు దృష్టి పెట్టలేక పోతున్నారని మండల ప్రజలు ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు.చుట్టపు చూపుగా ప్రత్యేక అధికారులు గ్రామాలకు వచ్చి,పంచాయతీ కార్యదర్శి లకు ఆదేశాలిచ్చి వెళు తున్నారని ప్రజలు చెప్పుతున్నారు.ఒక రోజు తప్పించి మరో రోజు చెత్తను తరలించడం జరుగుతుందని ప్రజలు చెప్పుతున్నారు. దీంతో ప్రజలు తమ ఇంట్లో చెత్తను ,దగ్గరలో ఉన్న రోడ్డ ప్రక్కన,కూడలి ల్లో ఎక్కడ పడితే అక్కడ పారవేస్తున్నారని, దీంతో కుళ్లిన చెత్త చెదారం లో ఈగలు దోమలు విష కీటకాలు తయారవుతున్నాయి అని అంటున్నారు.దుర్వాసన వస్తుంది అని రోగాలు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు.సంభందిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి చెత్త సేకరణ సక్రమంగా చేపట్టాలని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాం

బాలానగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్



కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) : నేరాల నియంత్రణ లో సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఒక్కో సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని బాలానగర్ జోన్ డిసిపి సురేష్ కుమార్ తెలిపారు. కూకట్ పల్లి డివిజన్ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సిసి కెమెరాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమానికి డిసిపి సురేష్ కుమార్, అడిషనల్ డిసిపి హన్మంత్ రావు, జగద్గిరిగుట్ట సిఐ నర్సింహా ఇతర పోలీస్ శాఖ అధికారులు స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి కాలనీ, బస్తి లలో సిసి కెమెరాలను తప్పక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరాల నియంత్రణ లో సిసి కెమెరాల పనితీరు విషయాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్ ఐ మహేందర్ రెడ్డి, బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ నాయకులు ఆడెపు ప్రభాకర్, ధర్మారావు, కెవి రాజు, అంబల మహేష్ గౌడ్ లతో పాటుగా పోలీస్ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.

## భూ పోరాట గడ్డపై భారీ అగ్ని ప్రమాదం



అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 లో ఇల్లు లేని నిరుపేదలందరూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొంటున్నారు. కుటుంబ సభ్యులందరూ కలసి ఇక్కడి నుండి తమ పనులకు వెళుతూ, పిల్లలను బడికి పంపిస్తూ ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ ఇక్కడ ఎలాంటి కనీస సౌకర్యాలు లేకపోయినా సొంతింటి కల సాకారం చేసుకోవడమే లక్ష్యంగా మొక్కవోని ధైర్యంతో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిల తోడ్పాటుతో సుమారు 8 వేల గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొంటున్నారు. సుమారు రెండు సంవత్సరాలకు పైగా ఇక్కడే పేద ప్రజలు నివసిస్తూ తమ దైనందిన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. శనివారం చోటు మధ్యాహ్నం సమయంలో చోటు చేసుకున్న భారీ అగ్ని ప్రమాదంతో సుమారు 450 గుడిసెలు దగ్ధం కాగా, గుడిసెల్లో ఉన్న నిత్యావసర సరుకులు, వంట సామాగ్రి, మంచాలు, బీరువాలు, అగ్నికి ఆహుతై బూడిద మిగిలింది. గుడిసెల్లో వంట చేసుకోవడానికి నిరుపేదలు కొందరు పెద్ద సిలిండర్లు మరికొందరు చిన్న సిలిండర్లు ఉపయోగిస్తున్నారు. అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడంతో భారీగా మంటలు చెలరేగి గుడిసెల్లో పొగలు కమ్ముకున్నాయి, గుడిసెల్లో ఉన్న సుమారు 30 నుండి 40 గ్యాస్ సిలిండర్లు పేలిపోవడంతో ఎఫ్ సెక్షన్ లో గల సుమారు 700 గుడిసెల్లో 450 గుడిసెలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సిలిండర్ల పేలుడు దాటికి భారీ శబ్దాలు రావడంతో పక్క గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో భయాందోళనతో బయటకి పరుగులు తీశారు. సమాచారం అందుకున్న ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, వనస్థలిపురం ఏసిపి కాశిరెడ్డి, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి అక్కడకు చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. అగ్ని ప్రమాదం మధ్యాహ్నం సమయంలో చోటు చేసుకోవడంతో చాలామంది నిరుపేదలు తమ పనుల నిమిత్తం బయటకు వెళ్లడంతో ఎలాంటి ప్రాణ నష్టం చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో పోలీసులు ఫైర్ స్టేషన్ సిబ్బంది స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ బి. కేశవులు మల్కాజ్గిరి చర్లపల్లి ప్రాంతాల నుండి అగ్నిమాపక వాహనాలను రప్పించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అగ్ని ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ, సిపిఐ భూ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలతో కలిసి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న ప్రాంతాన్ని పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడిసెల్లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం వెనుక ఏదైనా కుట్ర దాగి ఉందా లేక యాదృచ్ఛికంగా జరిగిందా అనేది తేలాల్సి ఉందన్నారు. పోలీసులు ఇంటెలిజెన్స్ వర్గాలు లోతుగా అధ్యయనం చేసి ప్రమాద ఘటనకు గల కారణాలను తెలుసుకోవాలన్నారు. ఈ అగ్ని ప్రమాదంతో నిరుపేదల బతుకులు రోడ్డున పడ్డాయి అన్నారు. గతంలోనూ సింగరేణిలో ఇలాంటి అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తాను ఎమ్మెల్యేగా ఉన్న రోజుల్లో సీఎం వైయస్సార్ తో మాట్లాడి పక్కా ఇండ్లు ఇప్పించడం జరిగిందని ఇప్పుడు కూడా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లామని గుడిసెలు వేసుకున్న నిరుపేదలందరికీ పక్క ఇండ్లు మంజూరు చేసి పట్టాలు ఇవ్వాలన్నారు, రెవెన్యూ అధికారులు స్పందించి అగ్ని ప్రమాదంలో నీడ కోల్పోయిన నిరుపేదలకు తక్షణ సాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం సిపిఐ నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు మాట్లాడుతూ భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదల గుడిసెలు అగ్నికి ఆహుతి కావడం పట్ల వారు కన్నీటి పర్యంతమయ్యారు. ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమన్నారు.




# జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య

**ఉగ్రమూకల దుశ్చర్యను తీవ్రంగా ఖండించి మృతుల కుటుంబాలకు సంతాపం తెలియచేసిన ఆరెకపూడి గాంధీ**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** జమ్ముకాశ్మీర్ పహల్గాం లో జరిగిన పాకిస్తాన్ ఉగ్రదాడి కి నిరసనగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని గుడ్ విల్ హోటల్ చౌరస్తా వద్ద యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం కార్యక్రమంలో పి ఏ సి చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్ పహల్గాం లో చోటుచేసుకున్న ఉగ్రవాద దాడి అత్యంత హేయమైన చర్య అని, ఉగ్రదాడి అమానుషం అని, జరిగిన సంఘటన చాలా బాధ కలిగించినది అని, ఉగ్రవాదులను ఉపేక్షించే ప్రసక్తే లేదు అని, పలు ప్రాంతాల నుంచి వచ్చిన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్యగా పేర్కొంటూ, ఈ దుశ్చర్య సంఘటనపై దిగ్భ్రాంతి, తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన ప్రజలను స్మరించుకొని కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘన నివాళులు అర్పించారు, మానవత్వానికి మచ్చ తెచ్చే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేది లేదు, ఉగ్రవాదాన్ని ఈ ప్రపంచంలో ఉండకుండ నియంత్రించాల్సిన బాధ్యత ప్రపంచంలోనీ ప్రతి ఒక్కరిపై ఉందని, ఉగ్రవాదుల దాడుల్లో ప్రాణాలను కోల్పోయిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూన్నాను, వారి పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలనీ తెలియచేసారు. సామాన్యులను,మిలట్రీ అధికారులను, సైన్యాన్ని, పర్యాటకులను ఇలా ఎంతమందిని పొట్టన పెట్టుకుంటారన్నారు. దేశ సమగ్రతను విచ్చిన్నం చేయడానికి కొంతమంది విచ్చిన్నకారులు, ఉగ్రవాదులు ప్రయత్నం చేస్తున్నారని, దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలన్నారు. దాడిని నిర్ద్వంద్వంగా ప్రతి ఒక్కరూ ఖండిచాలని తెలిపారు. అమాయక పౌరులపై, ముఖ్యంగా పర్యాటకులపై దాడి చేయడం భయంకరమైనదని, క్షమించరానిదని తెలియచేసారు. మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే గాంధీ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకుని అండగా నిలవాలని , క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని పి ఏ సి చైర్మన్ గాంధీ కోరారు. గాయపడిన వారు వేగంగా కోలుకోవాలని ఆయన ఆక్షాంక్షించారు. టెర్రరిస్టుల మారణకాండ ఎక్కడా పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో అధికారాల వికేంద్రీకరణ

**సంగారెడ్డి , ఏప్రిల్ 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** భూ భారతి ( భూమి హక్కుల చట్టం- 2025) ను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.పటాన్ చేరు మండలం కేంద్రంలోని అంబేద్కర్ ఫంక్షన్ హాల్, రామచంద్రాపురం లోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్, అమీన్పూర్ మండలం సంబంధించి బాలాజీ కన్వెన్షన్ హాల్లో భూభారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులతో కలెక్టర్ పాల్గొన్నారు. పఠాన్ చెరువు అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా భూభారతి- నూతన ఆర్వోఆర్ చట్టానికి సంబంధించిన అంశాలు, మార్గదర్శకాలపై వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ భూభారతి చట్టంతో అధికారుల వికేంద్రీకరణ జరిగిందని, పారదర్శకత జవాబుదారితనమే ఈ చట్టం ముఖ్య ఉద్దేశం అన్నారు. భూసమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ ఓ ఆర్) చట్టం - 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం ప్రయోజనాలు సామాన్య ప్రజలకు చేరాలన్నారు. రైతులు, ప్రజల మేలు కోసం ఈ చట్టాన్ని తీసుకువచ్చరాని , భూ సమస్యలు లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది అన్నారు. భారతి చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు, పకడ్బందీగా అమలు చేయాలన్న లక్ష్యంతో జిల్లాలోని అన్ని మండలాల్లో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం భూ భారతి చట్టంతోపాటు, నియమ నిబంధనలు ఒకేసారి తయారు చేసిందని, రికార్డుల నిర్వహణ, సవరణ, రిజిస్ట్రేషన్ ,మ్యుటేషన్, సాదా బైనామ ,పౌతి,వంటి అంశాలను కలెక్టర్ వివరించారు . ధరణిలోని



సమస్యలను దృష్టిలో ఉంచుకొని రైతుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన భూ భారతి చట్టం పై పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు, ప్రతి ఒక్కరికీ నూతన చట్టం భూభారతి, దానిలోని అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.జిల్లా స్థాయిలో రైతులకు, ప్రజలకు లీగల్ సర్వీస్ అథారిటీ ద్వారా న్యాయపరమైన సేవలు అందిస్తామన్నారు. ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే భూభారతిలో మూడంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని కలెక్టర్ అన్నారు. ప్రజలందరికీ ఉచిత న్యాయ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.ఇంతకు ముందు ఉన్న చట్టం లో కోల్పోయిన హక్కులు, కొత్త చట్టంలో ఎలాంటి హక్కులపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరు తమ తమ గ్రామాల్లో నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం గురించి ప్రజలకు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, పటాన్చెరు, అమీన్పూర్, రామచంద్రపురం మండలాల తాసిల్దారులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు రైతు సంఘ నాయకులు, రెవెన్యూ అధికారులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు .


# యెన్కెపల్లి అత్యాధునిక హంగులతో దేవి కన్వెన్షన్ హాల్ ప్రారంభం

**కన్వెన్షనల్ ప్రారంభించిన చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**ఆహ్లాదకరమైన వాతావరణంలో కన్వెన్షన్ హాల్ నిర్మించిన కొత్తపల్లి భీమేందర్ రెడ్డి స్వాతి రెడ్డి**



**మొయినాబాద్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి ):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామానికి చెందిన రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భీమేందర్ రెడ్డి, స్వాతి రెడ్డి, వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా దేవి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ను అత్యాధునిక వసతులతో అందరికి అందుబాటులో తీసుకొని వచ్చారు. ఈ ఫంక్షన్ హాల్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరయ్యారు. వారి చేతుల మీదుగా నూతన కళ్యాణ వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... మంచి విశాలమైన మరియు ఆహ్లాదకరమైన వాతావరణంలో అందరికి మంచి సౌకర్యాలతో,



అత్యాధునిక వసతులు కల్పిస్తూ అందరికి అందుబాటులో ఉండడం హర్షించ దగ్గ విషయం అని ఆయన తెలిపారు. రాజకీయ నాయకులు ,సినీ ప్రముఖులు, చుట్టుపక్కల గ్రామస్థులు ఈ దేవి ఫంక్షన్ హాల్ ను సద్వినియోగం చేసుకోవాలని అని అన్నారు. బుకింగ్ చేసుకునే వారికి మంచి సౌకర్యలు ఇస్తూ ప్రతి ఒక్కరి మన్ననలు పొంది అంతకంతకు అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. దేవి ఏసి కన్వర్షన్ ,యొక్క యజమానులకు భీమేందర్ రెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి ప్రతి పేద వారు కూడా ఈ ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు జరుపుకునే విధంగా వారికి కూడా రాయితీలు ఇస్తూ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, కొత్తపల్లి లలితా రెడ్డి, కొత్తపల్లి నందీశ్వర్ రెడ్డి, కొత్తపల్లి తిరుపతి రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కొండ సంగీత రెడ్డి,చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పమేనా బీమ్ భరత్, రాజకీయ నాయకులు పాల్గొన్నారు,



# కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పథకాలు చూసి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన అసిఫ్ ఖాన్

**కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం వేడుకల ముందు ఆ పార్టీ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆసిఫ్ ఖాన్ శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆసిఫ్ ఖాన్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూ త్వరలో కూకట్ పల్లి నుంచి తన ఆధ్వర్యంలో మరింత మంది కాంగ్రెస్ పార్టీ లో చేరుతారని అన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమంలో పాలు పంచుకోవాలని, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మూసా పేట మాజీ అధ్యక్షుడు చున్ను పాషా, సంజీవ, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్ పాల్గొన్నారు.

# ఛలో వరంగల్ సభకు భారీగా తరలి రండి.

**ఉద్యమకారుడు రాములు గౌడ్..**

తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచం నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీఆర్ఎస్ జెండా(బీఆర్ఎస్) రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రండని శేర్లింగంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు రాములు గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ జాతి పిత కేసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది శభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసిఆర్ నాయకత్వానికి మద్దతుగా నేడు జరిగే చలో వరంగల్ సభకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజలందరూ భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# చలో వరంగల్ కు కదిలిన మునగనూరు గులాబీ సైన్యం

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వరంగల్ లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు గ్రామం నుండి తుర్కయంజాల్ మున్సిపాలిటీ మాజీ ఒకటో వార్డు కౌన్సిలర్ తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా ఆధ్వర్యంలో బ్యాంకు కాలనీలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి బారాస పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ర్యాలీగా బయలుదేరి మునగనూరు గ్రామానికి చేరుకొని రామానుజన్ ముఖద్వారం వద్ద తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి బారాస పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ తాళ్లపల్లి సంగీత మోహన్ గుప్తా మాట్లాడుతూ వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తామంతా బయలుదేరి వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో వస్తుండడంతో ఒక్కరోజు ముందుగానే బయలుదేరి వెళు



తున్నామన్నారు. మునగనూరు గ్రామంలో నుండి పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమర్ ఖాన్, సాదు శీను, మహిళా నాయకురాలు కదారి అన్నపూర్ణ, బాపు, వెంకట్, చందు తదితరులు వరంగల్ రజతోత్సవ వేడుకలకు బయలుదేరి వెళ్లారు.

# నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్





**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఏప్రిల్26:నారాయణపేట జిల్లాలో గుర్తించిన ప్రాంతాలలో టీజీఎండిసి ద్వారా నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్ట్రిక్ లెవెల్ స్యా%శ%డ్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేశారు. మాగనూర్ మండలం అడవి సత్యవార్ కు చెందిన నలుగురు రైతులు, వర్కూర్ కు చెందిన మరో రైతు తమ పట్టా భూముల నుంచి ఇసుకను తొలగించాలని దరఖాస్తు చేసుకోగా శనివారం నాటి సమావేశంలో ఆ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల శాఖ, సర్వే ల్యాండ్, నీటి పారుదల,వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు,అభిప్రాయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మైనింగ్ ఏడి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలన్ని సరిగ్గా ఉన్నాయని, దరఖాస్తుదారుల పట్టా భూముల నుంచి ఇసుక తొలగించేందుకు అనుమతులు ఇవ్వ వచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. అన్ని శాఖల అధికారులు రిపోర్టుల ఆధారంగా అనుమతికి కలెక్టర్ అంగీకారం తెలిపారు. అయితే టీజీఎండీసి ద్వారా ఆయా భూములలో ఉన్న ఇసుకను తరలించేందుకు ఎన్ని వాహనాలు అవసరమవుతాయని, ఎన్ని రోజుల సమయం పడుతుందని,రోజుకు ఎన్ని క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించ వచ్చని అధికారులతో చర్చించారు. ఇసుక తరలించే ప్రాంతాలలో సీసీ కెమెరాలు, వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అయితే రెవిన్యూ, నీటిపారుదల శాఖ, పంచాయతీ కార్యదర్శులతో కలిపి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటుచేసి ఇసుక తరలింపు పై పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ.. రీచ్ ల నుంచి రాత్రి వేళలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా నిఘా పెట్టాలని మగనూరు ఎస్.ఐ. ని ఆదేశించారు. రెవెన్యూ అధికారితో కలిసి ఇసుక రీచ్ లను పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీవో రామచందర్ నాయక్, డి.ఎస్.పి.నల్లపు లింగయ్య, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్, ఆర్డీవో మేఘా గాంధీ, టీజీఎండిసి అధికారి రంగారెడ్డి,నీటిపారుదల శాఖ జిల్లా అధికారి, జిల్లాకు చెందిన తహాసిల్దార్లు, సిఐలు,ఎస్.ఐ. లు, కలెక్టరేట్ లోని సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# శనేశ్వర స్వామికి తిల,తైలాభిషేక పూజలు

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శ్రీ విశ్వావసు సంవత్సరం చైత్రమాసం శని త్రయోదశి శనివారం నాడు శ్రీసార్ధాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ప్రతి మాసంలో శనివారం నాడు అష్టమి,నవమి,త్రయోదశి చతుర్దశి,అమావాస్య తిథులు ఉన్న రోజు శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా పూజించి అభిషేకించిన విశేష పుణ్యఫలితం దక్కుతుందని అన్నారు.ఈ మాసం శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించిన విశేష పలితం ఉంటున్నది అన్నారు.మీన రాశి నుండి మేష రాశి వరకు గల వారికి జన్మరీత్యా గోచార రీత్యా ఉన్న సంచారంలో శని గ్రహదోష పరిహార నిమిత్తం శనీశ్వర స్వామికి శక్తి కొలది తిలతైల అభిషేక,అష్టోత్తర పూజలు,స్వామివారిని దర్శించుకోవడం,ఆరాధించడం,నామ జపించడం విశేష ఫలితం ఉంటుందని అన్నారు.అనంతరం గోన



బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి ఈరోజు భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు,అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారుభక్తులు జమ్మి చెట్టుకు19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు.గణపతి,నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శని త్రయోదశి సందర్భంగా వడ్డేమాన్ ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు భక్తులకు ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించిన భక్తులందరికీ అల్పాహారంతోపాటు అన్నప్రసాద వితరణ చేశారు.




# మర్డర్ కేసు లో వీడిన మిస్టరీ నలుగురు నిందితులు అరెస్ట్

### అక్రమ సంబంధమే కారణం

**గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 26:** జోగులాంబ గద్వాల్ జిల్లా కేటి దొడ్డి మండలం బసాపురం గ్రామములోఅక్రమ సంబంధమే హత్యకి కారణమని తేల్చిన పోలీసులు. ఈనెల 19-04-2025 రోజు మధ్యాహ్నం బసాపురం శివారులో ఇంకుడు గుంతల కొరకు గ్రామస్తులు పనులు చేసే దగ్గర మట్టి కుప్ప నుండి దుర్వాసన రావడంతో అటు సమాచారాన్ని పోలీసు వారికి తెలుపగా పోలీసు వారు వచ్చి పరిశీలించగా చనిపోయిన వ్యక్తి అనుమానస్పద స్థితిలో కనిపించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు.కేటీదొడ్డి మండలం బసాపురం శివారులో మృతి చెందిన వ్యక్తి నర్సింహులు (28) భార్య పద్మమ్మ మరో వివాహేతార సంబధం పెట్టుకొని మరో ఇద్దరు సహాయంతో గొంతుకోసి హత్యకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించడం జరిగింది వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

## అడ్డాకులలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం




**అడ్డాకుల. ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** అడ్డాకుల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాజా మైనుద్దీన్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని వారికి టీ షీట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి బీఆర్ఎస్ సభకు భారీగా తరలివెళదాం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి.



**నర్వ ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభకు నర్వ మండలం నుండి భారి సంఖ్యలో తరలి వెళ్లి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి అన్నారు.కేసీఆర్ రాష్ట్రాన్ని పదేండ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు.కాబట్టి నర్వ మండలం నుండి పార్టీ ముఖ్య నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ శ్రేణులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేద్దామన్నారు.

# ఉగ్రవాద అంతానికి సమైక్యంగా పోరాడుదాం







### -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జమ్మూ కాశ్మీర్లోని పహల్గంలో జరిగిన పాకిస్తాన్ తీవ్రవాదుల చేతిలో బలైన భారతీయ టూరిస్టుల మారణకాండకు వ్యతిరేకంగా శనివారం నిరసన కార్యక్రమం సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య గారు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం వైఫల్యం కారణంగానే దేశంలో తీవ్రవాదులు హెచ్చరిల్లిపోతున్నారని వారిని కట్టడి చేయడంలో దేశ ప్రధాని మోడీ గారు హోమ్ మినిస్టర్ అమిత్ షా గారు విఫలమయ్యారని భారతదేశానికి నిజమైన రక్షణ మేమే అని ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశ రక్షణను గాలికి వదిలేసి దేశ ప్రజలను కాపాడడంలో విఫలమయిందని బిజెపి పాలనలోనే తీవ్రవాద దాడులు మరింత పెరిగాయని బేషరతుగా వెంటనే హోమ్ మినిస్టర్ రాజీనామా చేయాలని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.,ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి టెర్రరిస్టు మూలాలను నిర్మూలించాలని, జమ్మూ - కాశ్మీర్ మ్యాటికీ భారత్లో అంతర్భాగమే అని భారతదేశాన్ని కన్నెత్తి చూడాలంటే తీవ్రవాదుల వెన్నులో వణుకు పుట్టేలా ప్రతి దాడులు ఉండాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు కేశవులు గౌడ్, జిల్లా సమితి సభ్యులు కృష్ణాజీ, బండి లక్ష్మీపతి, శంకర్ గౌడ్, రవీందర్, కుతుబుద్దీన్, మధు గౌడ్ ,రామస్వామి, శివకృష్ణ, శ్రీను, సురేష్, కొండయ్య, బుగ్గ స్వామి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాదం నశించాలి మానవత్వం పరిమళించాలి

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 24 (ప్రజా జ్యోతి) :** జమ్మూకాశ్మీర్ పహల్గాన్ లో టూరిస్ట్ లపై తీవ్రవాదుల దాడిలో మరణించిన వారికి సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి ఆధ్వర్యంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ రావినారాయణ రెడ్డి కాలనీ లో కోవొత్తుల ర్యాలీ తో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతం పేరు తో దాడులు చేయటం చాలా బాధాకరమని ప్రజాస్వామ్య దేశం లో అన్నిమతాల ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కు ఉందన్నారు,ఇది సహించలేని పాకిస్తాన్ బాంగ్లాదేశ్ చైనా లాంటి దేశాల తీవ్రవాదులు భారతదేశం పై దాడులు చేస్తే భారతీయులు సహించేదిలేదన్నారు, దేశ రక్షణకోసం బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించి అవసరం మేరకు ఆర్మీ నియామకాలు చేపట్టాలన్నారు,మరణించిన వారికి సిపిఐ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బతి లక్ష్మణ్, మండల పార్టీ నాయకులు ఏఐఎస్ఎఫ్, ఏఐ వైఎఫ్ నాయకులు కేతరాజు నర్సింహా, నవనీత, అరుణ, పుల్లయ్య, యాదగిరి మధు, వెంకటేష్, వినోద్,శ్రావణి వినోద్, గణేష్,కార్తీక్, శేఖర్ సుభద్ర తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలం-హైదరాబాద్ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి:** శ్రీ శైలం-హైదరాబాద్ జాతీయ రహదారి 765 పై శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది.ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం డిండి మండలం నగర దుబ్బ తండా గ్రామానికి చెందిన కరంతోడు రామకోటి (60) ద్విచక్రవాహనంపై కల్వకుర్తికి వెళ్తుండగా వంగూరు గేట్ సమీపానికి రాగానే ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుడి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.



## ఏడుపాయలలో నాగర్కర్నూల్ వాసి మృతి

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** ఏడుపాయల వన దుర్గామాత ఆల సమీపంలోని చెక్ డ్యాంలో ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతిచెందాడు.స్థానికులు తెలిపిన వివరాలు నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం మరికల్ గ్రామానికి చెందిన దేవరపాగ వీరస్వామి (40) శుక్రవారం ఓ విందు నిమిత్తం కుటుంబంతో కలిసి ఏడుపాయలకు వచ్చి స్నానం చేసేందుకు ఆలయ సమీపంలోని చెక్ డ్యాం వద్దకు వెళ్లిన వీరస్వామి స్నానం చేస్తూ నీట మునిగి మృతిచెందారు.

## పహల్గాం దాడికి నిరసనగా క్యాండిల్ ర్యాలీ,



ధారూర్ ఏప్రిల్ 26(ప్రజా జ్యోతి) : జమ్మూ కాశ్మీర్ లో పహల్గాం సమీపంలో పర్యాటకులపై ఉగ్రదాడికి నిరసనగా మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో శనివారం నాడు కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీరేష్,నరేష్,మధు,మహేష్,నరేష్,మోహన్,కృష్ణ,వెంకట్,అంజిలప్ప,కన్నప్ప,నవీన్,శివకుమార్,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



# నంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

**-వాహన దారులకు జిల్లా ఎస్పీ వార్నింగ్**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూల్ జిల్లాలో వాహనదారులు నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ హెచ్చరించారు. ముఖ్యంగా ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్లకు, యజమానులకు కీలక సూచనలిస్తూ, నంబర్ ప్లేట్లను ట్రాక్టర్ వెనకాల,పక్కన కనిపించే విధంగా పెట్టుకోవాలని రాత్రి వేళలో కనిపించే విధంగా రేడియం స్టిక్కర్లు అంటించి ఉంచాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు.

# ఎస్ ఎల్ బి సి టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు

**-జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని దోమల పెంట గ్రామంలో గల శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగంలో సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు,డి వాటరింగ్ ప్రక్రియ,టీబీఎం శిథిలాల తొలగింపు,కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి తరలింపు ప్రక్రియ కొనసాగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలియజేశారు.సాంకేతిక కమిటీ సూచనలు మేరకు సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఎన్ డి ఆర్ ఎఫ్, ఆర్మీ , సహాయక బృందాలు తప్ప మిగిలిన అన్ని సహాయక బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు తెలిపినారు.సాంకేతిక కమిటీ సూచనల మేరకు సహాయక చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.




# బీఆర్ఎస్ జెండా చేతపట్టు...రజతోత్సవ సభ బాట పట్టు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) :** దీతెలంగాణ ప్రజల ఆత్మ గౌరవ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీఆర్ఎస్ జెండా(బీఆర్ఎస్) రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ జాతి పిత కేసీఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది షహభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసీఆర్ నాయకత్వానికి మద్దతుగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో తరలి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవ జెండాకు వందనం సమర్పించి వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ "రజతోత్సవ సభ " కు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ల లోని అన్ని కాలనీలు, బస్తీల నుంచి బస్సులు కార్లలో వేలాదిగా తరలిరావాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు.



నియోజకవర్గంలో జనసమీకరణ, బస్సుల రూట్ మ్యాప్ కో ఆర్డినేషన్ చేయడం కోసం సతీష్ అరోరా, డివిజన్లు కు ఓల్డ్ బోయినపల్లి – భోగాది దినేష్ నాయుడు, బాలానగర్ – టి. వీరాంజనేయ చారి, బొట్టు విష్ణు, ఫతేనగర్ – మొలుగు తిరుపతి రావు, శ్రీనివాస్, మూసాపేట – ఇ సర్వేశ్వరరావు (నాని), అల్లాపూర్ – రావెల్ షా, బాలాజీనగర్ – పాతూరి గోపి, కె పి హెచ్ బీ – జన్ను సాయి శ్రీనివాస్, కూకట్ పల్లి – బి సురేష్ కుమార్, బేగంపేట – రాధాకృష్ణ లను నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# నేడు బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

**నేడు బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి**

**రజతోత్సవ బహిరంగ సభకు విద్యార్థి, యువత పెద్ద ఎత్తున తరలి రావాలి**

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జీడిపల్లి బాగిరెడ్డి**

**రాయపోల్ ఏప్రిల్ 26(ప్రజాజ్యోతి) :** నేడు వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని, విద్యార్థి, యువజన విభాగం పెద్ద ఎత్తున తరలి రావాలని రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జీడిపల్లి బాగిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సూచన మేరకు వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డులో నిర్వహించే సభకి విద్యార్థి, యువజన విభాగం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం 16నెలల పాలన లొతెలంగాణ రాష్ట్రానికి శాపంగా మారిందని, కాంగ్రెస్ వైఫల్యాలు తెలంగాణ ప్రజలకు అర్థమయ్యాయన్నారు. యావత్ తెలంగాణ



ప్రజలు కెసిఆర్ గురించి మాట్లాడుతున్నారు అని, కెసిఆర్ సందేశం కోసం రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారు అని తెలిపారు. ప్రజలకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని, మోసపూరితమైన పాలనను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి గవిఫలం అయిందని విమర్శించారు.

# ఉగ్ర మూలాలను కూకటి వేళ్ళతో పెకిలించాలి

**తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి):** ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలిస్తే కానీ హిందూ బంధువులు స్వేచ్ఛా వాయువులు పీల్చుకోలేరని, హిందూ యాత్రికులపై ఉగ్రవాదులు దాడికి పాల్పడి నిండు ప్రాణాలు బలిగొన్న నరరూప రాక్షసులను అంతమొందించాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి హిందూ బంధువులకు పిలుపునిచ్చారు. జమ్మూ కాశ్మీర్ పహల్గంలో హిందూ యాత్రికులపై ఉగ్రవాదులు దాడి చేసి నిండు ప్రాణాలను బలిగొన్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తూ దాడిలో ప్రాణాలు కోల్పోయిన హిందువులకు ఘన నివాళులర్పించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఓ హిందూ మేలుకో కులాన్ని వీడుదాం హిందువులం ఒకటవుదాం అనే నినాదంతో క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు కొవ్వొత్తులతో భారీ సంఖ్యలో ర్యాలీ చేపట్టి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినదించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉగ్రవాద నిర్మూలనకు ఏ చర్యలు తీసుకున్న తామంతా పూర్తి మద్దతు ఇస్తామన్నారు. ఈ సందర్భంగా ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికైనా హిందువులు మేల్కొని ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని లేకుంటే మరింత అణచివేతకు గురవుతామన్నారు. ఉగ్రవాదులు హిందువులనే లక్ష్యంగా చేసుకొని దాడులకు పాల్పడుతున్నారని హిందువులు సైతం ప్రతి దాడులకు పాల్పడితే గాని ఉగ్రవాదం నశించదన్నారు. ఈ క్యాండిల్ ర్యాలీలో చిన్నారులు సైతం పాల్గొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బోసు పల్లి ప్రతాప్, బిజెపి నాయకులు బచ్చుగళ్ళ రమేష్, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బిజెపి నాయకులు రామ్ రెడ్డి, కందాల బల్ దేవ్ రెడ్డి, రవీందర్, రణధీర్, బిజెపి యువ నాయకులు జ్ఞానేశ్వర్, నాగరాజ్, నవీన్ రెడ్డి, మల్లిక్ భాయ్, మల్లేష్,డాక్టర్ రవి తదితరులు బాలి సంఖ్యలో పాల్గొన్నారు.

